## క్లుప్తంగా

### నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి

గూడెంకొత్తవీధి: బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నట్టు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పనకు బ్యాంకుల ద్వారా రాయితీపై రుణాలు అందజేయనున్నట్టు తెలిపారు. బ్యాంకుల ద్వారా అనుమతి పొందాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా సీలేరు పరిధిలో 18 యూనిట్లు, గూడెం కొత్తవీధి పరిధిలో 7 యూనిట్లు మంజూరైనట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని బీసీ నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

### హెల్పర్ పోస్టుల దరఖాస్తుల పరిశీలన



దరఖాస్తులను పరిశీలిస్తున్న సీడీపీవో విజయగౌరి

అడ్డతీగల: అంగన్వాడీ కేంద్రాల్లో హెల్పర్ పోస్టుల భర్తీకి వచ్చిన దరఖాస్తులు పరిశీలన కార్యక్రమాన్ని అడ్డతీగల ఐసీడీఎస్ కార్యాలయంలో చింతూరు సీడీపీవో విజయగౌరి శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడ్డతీగల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని 16 హెల్పర్ పోస్టులకు 42 దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. అర్హులైన అభ్యర్థులను పిలిచి వారి సర్టిఫికెట్‌లను పరిశీలిస్తామన్నారు. అనంతరం ఈనెల 7 న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

### నేటి నుంచి కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

- ప్రిన్సిపాల్ రాజేంద్రస్వామి



అడ్డతీగల: స్థానిక ఎస్‌ఏసీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం నుంచి మధ్యాహ్న భోజనం అందించనున్నట్టు ప్రిన్సిపాల్ నున్నం రాజేంద్రస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో 280 మంది చదువుతున్నారని, ఇందులో 200 మంది డేస్కాలర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

### బాల్య వివాహాలను అరికట్టాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నాగుల్‌మీరా

ఎటపాక: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ నాగుల్ మీరా అన్నారు. కాలేజీలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగుల్‌మీరా మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఎక్కడైన జరిగినట్టు తెలిస్తే సంబంధిత అధికారులకు తక్షణమే సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళా పోలీస్ సీత. కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.

### వేతనాలు పెంచాలని ఆందోళన



వేతనాలు పెంచాలని నిరసన చేస్తున్న ఉపాధి కూలీలు, నేతలు

ముంచంగిపుట్టు: ఉపాధి కూలీలకు రోజువారి వేతనాలు పెంచాలని గిరిజన సంఘం మండల నేతలు శ్రీను,గణపతి అన్నారు. మండలంలోని కించాయిపుట్టు పంచాయతీ కేంద్రంలో శుక్రవారం గిరిజన సంఘం నేతలు, ఉపాధి కూలీలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నేతలు శ్రీను, గణపతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, రోజు వారీ వేతనాలు కూలీలకు సరిపోవడం లేదని, కనీసం రూ.600 పెంచాలని, పని ప్రదేశాల్లో సదుపాయాలు కల్పించాలని, పారలు, గున్నపాలు వంటి పనిముట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలు సాంబమూర్తి, అనిల్‌కుమార్, సుమిత్ర, సన్యాసిరావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.





పి.ఎర్రగొండలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



రాజవొమ్మంగిలో సావిత్రిబాయి పూలే జయంతిలో పాల్గొన్న ఉపాధ్యాయులు



చింతపల్లిలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

# మహిళా విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే



పాడేరులో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ముంచంగిపుట్టులో సావిత్రిబాయిపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీవో శ్రీసాయిహర్ష, ఉపాధ్యాయులు

అరకులోయటౌన్: జిల్లా వ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మేధావులు, విద్యావేత్తలు, ప్రిన్సిపాళ్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలందించి, గొప్ప సంఘ సంస్కర్తగా పేరుందాన్నారు. మహిళా విద్యా ప్రదాతగా నిలిచారన్నారు. స్త్రీ విద్యకు, నిమ్న వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. మహిళా హక్కుల సాధనకు ఆమె ఎనలేని పోరాటాం చేశారన్నారు. సమసమాజం దిశగా నడిపించేందుకు సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని ధారపోశారన్నారు. కార్యక్రమాల్లో భాగంగా మహిళ ఉపాధ్యాయులను సత్కరించారు. అరకులోయలోని ప్రిన్సిపాళ్లు కె.భరత్‌కుమార్ నాయక్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చలపతిరావు, ఎస్ఏస్ పీవోలు విజయలక్ష్మి, బాలరాజు, అనిత కుమారి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుష్పరాజ్, అధ్యాపకులు సుందరిరాణి, కొండబాబు, గణేష్, సోంబాబు, అచ్చన్న, లచ్చన్న, ధర్మారావు, బాలరాజు, రోజా రాణి, దివ్య మౌనిక, ఉపాధ్యాయులు రోజా రాణి, లోకేశ్వరి, మీనా, జాన్సీ, కాంగ్రెస్ నాయకులు చినస్వామి, భీమారావు, శివ, దిస్మంత్ తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండంలోని జరిగిన వేడుకలో ఎంపీడీవో శ్రీసాయిహర్ష, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండంలోని జరిగిన వేడుకలో ఎంఈవో శెట్టి సందర్‌రావు, హెచ్‌ఎంలు కృష్ణారావు, సంజీవరావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ కె.భవాని, ఉపాధ్యాయులు బాలకృష్ణ, తులసీదాస్, శ్యాంసుందర్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్: మండంలోని జరిగిన వేడుకలో హెచ్‌ఎం సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండంలోని జరిగిన వేడుకలో వార్డెన్ నూకరత్నం, ఉపాధ్యాయులు ఝాన్సీ, సుధ, చంద్రవతి, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండంలోని జరిగిన వేడుకలో ఈవోపీఆర్డీ పాపారావు, సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఉప సర్పంచ్ సోమేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి అరుణ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ కాసులమ్మ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండంలోని జరిగిన వేడుకలో హెచ్‌ఎం శాంతిమతి, ఏపీసీసీ కార్యదర్శి సత్తిబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండంలోని జరిగిన వేడుకలో హెచ్‌ఎం గోపాలకృష్ణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండంలోని జరిగిన వేడుకలో ప్రిన్సిపాల్ శ్రీ పాద రామకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అరకులోయలో సావిత్రిబాయి పూలే జయంతిలో పాల్గొన్న ప్రిన్స్‌పాల్ భరత్ కుమార్, అధ్యాపకులు



దుంబ్రిగుడలో మహిళ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న విద్యార్థులు



అసరాడలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఈవోపీఆర్డీ పాపారావు



అరకులోయలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి ప్రిన్స్‌పాల్ చలపతిరావు, అధ్యాపకులు



కంద్రుంలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈవో సుందరరావు



అడ్డతీగలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు తదితరులు

# ప్రశాంతంగా పీసా కమిటీ ఎన్నికలు



జర్జులలో ఎన్నికైన వారికి నియామకపత్రాలు అందజేస్తున్న అధికారులు



జి.మాడుగులలో పీసా కమిటీ ఎన్నిక నిర్వహిస్తున్న తహసీల్దార్ పాత్రుడు



పాడేరులో నియామకపత్రాన్ని అందజేస్తున్న అధికారి

అరకులోయటౌన్/అనంతగిరి(అరకులోయటౌన్)/దుంబ్రిగుడ/ముంచంగిపుట్టు/పాడేరు రూరల్/జి.మాడుగుల: జిల్లా వ్యాప్తంగా పీసా కమిటీ ఎన్నికలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా పీసా కమిటీ అధ్యక్షులు, కార్యదర్శి, ఉపాధ్యక్షలను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి నియామక పత్రాలను అధికారులు అందజేశారు. కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గిరిజన హక్కులు చట్టాల పరిరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తామన్నారు. అరకులోయలో 14 గ్రామ పంచాయతీల పరిధిలో 30 గ్రామసభల్లో కమిటీ నియామకం జరగ్గా, గన్నెల, పానిరంగిలో ఎన్నిక జరగలేనట్టు ఎంపీడీవో లవరాజు చెప్పారు. అనంతగిరి మండలంలో 38 గ్రామసభల్లో ఎన్నికలు నిర్వహించినట్లు ఎంపీడీవో కుమార్ తెలిపారు. మూడు చోట్ల కోరం లేక పీసా ఎన్నికలు నిలిపివేశామన్నారు. దుంబ్రిగుడ మండలంలో 42 గ్రామాల్లో పీసా కమిటీ అధ్యక్షలు, కార్యదర్శి, ఉపాధ్యక్షలు ఎన్నికలు జరిగినట్టు అధికారులు మల్లికార్జునరావు, చంద్రశేఖర్, ముజీవ్, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, పంచాయతీ కార్యదర్శి విజయ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కొర్రా పంచాయితీ కొర్రా, బొర్రపాలెం, మామిడివలసలో పీసా ఎన్నికలో ఓటరు జాబితాలో తప్పులుండడంతో ఎన్నికలను నిలిపివేశారు. ముంచంగిపుట్టులో మండల ఎన్నికల ప్రత్యేక అధికారి స్వర్ణలత, ఎంపీడీవో శ్రీసాయిహర్ష, తహసీల్దార్ నర్సమ్మ, ఎంఈవో కృష్ణమూర్తి, పీఆర్ ఏఈ గోపాల్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.పాడేరు మండలంలో ప్రత్యేకాధికారి సరస్వతీదేవి, సర్పంచ్ మంగమ్మ, వీఆర్వో పాత్రుడు, ఏవో ప్రవీణ్‌పడాల్ తదితరులు పాల్గొన్నారు. జి.మాడుగుల మండలంలో సర్పంచ్ కిముడు రాంబాబు, తహసీల్దార్ పాత్రుడు , ఎంపీడీవో తేజ్‌రతన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జైపాల్‌సింగ్ ముండా సేవలు మరువలేనివి



మాణిక్యం

జి.మాడుగుల: దేశ జాతీయ హాకీ జట్టు తొలి కెప్టెన్ రచయిత, ఆదివాసీ ప్రతినిధి రాజ్యాంగసభ సభ్యుడు జైపాల్‌సింగ్ ముండా జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా జరపాల్సిన అవసరముందని దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర కమిటీ ప్రతినిధి మాణిక్యం సమిరెడ్డి తెలిపారు. జైపాల్ సింగ్ ముండా జయంతిని పురస్కరించుకొని ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ 1928లో ఒలింపిక్స్‌లో భారతదేశ హాకీ జట్టుకు జైపాల్‌సింగ్ ముండా సారథ్యం వహించి భారత దేశానికి గోల్డ్ మెడల్ అందించి దేశ ఖ్యాతిని పెంచారన్నారు. రాజ్యాంగ సభలో సభ్యులుగా ఉండి ఆదివాసుల చరిత్రను సభలో తెలియజేసి, ఆదివాసులు ఉనికి కోసం,మనుగడ కోసం ఎంతగానో శ్రమించారన్నారు. ఆయన చేసిన పోరాట ఫలితమే రాజ్యాంగంలో 5, 6షెడ్యూల్స్‌గా ఉన్నాయని, జైపాల్‌సింగ్ సేవలు మరువలేనివన్నారు. ఆదివాసీ బిడ్డ జైపాల్ సింగ్ ముండా చరిత్రను నేటి తరానికి తెలిసేలా కేంద్ర, ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు.

### డోమనిక్ డిసోజా మృతికి సంతాపం



అడ్డతీగల: అడ్డతీగల మండలంలోని లయ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు డోమనిక్ డిసోజా(76)అనారోగ్యంతో గురువారం రాత్రి విశాఖపట్నంలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.1985లో అడ్డతీగలలో లయ స్వచ్ఛంద సంస్థను ఆయన ప్రారంభించారు.ప్రస్తుతం తూరుగోదావరి, అల్లూరి, మన్యం పార్వతీపురం జిల్లాల్లో సంస్థ తరఫున సేవలందిస్తున్నారు. సేవా కార్యక్రమాలతో పాటు గిరిజనుల అభ్యున్నతికి అనేక కార్యక్రమాలు చేపట్టారని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



వనుగుమ్మలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ భాగ్యవతి

ముంచంగిపుట్టు: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువత క్రీడల్లో రాణించాలని వైస్ ఎంపీపీ భాగ్యవతి అన్నారు. రానున్న సంక్రాంతి వేడుకల్లో భాగంగా మండలంలోని వనుగుమ్మ పంచాయతీ కేంద్రంలో శుక్రవారంమండల స్థాయి క్రికెట్ పోటీలను వైస్ ఎంపీపీ భాగ్యవతి ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. ప్రతిభ కనబర్చాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన క్రీడాకారుల్లో ప్రతిభకు కొదవలేదన్నారు. క్రీడల్లో ప్రతిభకనబరిచి మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. ప్రతి క్రీడలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఏటా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపసర్పంచ్ సీతారాం ,గ్రామ యూత్, నిర్వహకులు మూర్తి, కోటి, కృష్ణ, త్రినాథ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మెరుగైన బోధన అవసరం



మాట్లాడుతున్న భాస్కరరావు

అరకులోయటౌన్: పిల్లలకు పునాది స్థాయి లోనే మెరుగైన విద్యా బోధన అందించాలని ఎస్ఎస్ఏ (సమగ్ర శిక్ష అభియాన్) మానిటరింగ్ అధికారి భాస్కరరావు అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో భారతి రత్నం మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో తెలుసుకున్న అంశాలను అవలంబించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా ప్రథం జిల్లా కో- ఆర్డినేటర్ వెంకన్న, సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



మాట్లాడుతున్న నాయకుడు సాయన్న

ఎటపాక: మండలంలోని దమ్మక్కగూడెంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన కొండరెడ్డి సూత్రు రామారావు కుటుంబాన్ని ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా డివిజన్ నాయకుడు సాయన్న కోరారు. ఈ నెల 1న ప్రమాదంలో ఇల్లు కాలిన బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగే సమయంలో పక్కనే ఉన్న భద్రాచలం ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చినా స్పందించలేదని , తమ పరిధి కాదని, ఆంధ్ర పరిధిలో అక్కడి నుంచే సేవలు పొందాలని చెప్పడం బాధాకరమన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు రాష్ట్ర సరిహద్దున ఉన్న ఎటపాక మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరుచేసి ప్రభుత్వం, ఐటీడీఏ ఆదుకోవాలని కోరారు.

# ఇంకెన్నాళ్లీ వెతలు?



జల్లివారిగూడెం వాగుపై ప్రవహిస్తున్న నీరు

- వంతెనల నిర్మాణంతోనే వరద కట్టడి
- వానొచ్చినా, వరదొచ్చినా నిలిచిపోతున్న రాకపోకలు
- రెండు మండలాలు, 11 గ్రామాల ప్రజలకు ఎంతోమేలు



ప్రతి ఏడాది వరద ముంపునకు గురవుతున్న సోకిలేరు వాగు

చింతూరు: వర్షాకాలం వచ్చిందంటే చాలు చింతూరు మండలంలోని 11 గ్రామాల ప్రజలకు దశాబ్దాలుగా ఇబ్బందులు తప్పడంలేదు. చిన్నపాటి వర్షానికే ఆ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో పాటు చింతూరు, వీఆర్ పురం మండలాల నడుమ కూడా రోజల తరబడి రాకపోకలు కొనసాగక పోవడంతో ఈ రహదారిలోని అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిలో ఉన్న వాగులపై వంతెనల నిర్మాణంతోనే తమ కష్టాలు తీరుతాయని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. చింతూరు, వీఆర్ పురం మండలాల నడుమ చింతూరు మండలంలో చూటూరు, నర్సింగపేట నడుమ సోకిలేరువాగు, తిమ్మిరిగూడెం, ఏజీ కొడేరు నడుమ జల్లివారిగూడెం వాగు, వీఆర్ పురం మండలంలో అన్నవరం, ఉమ్మిడివరం నడుమ అన్నవరం వాగులు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తుంటాయి.

**సోకిలేరు వాగుతోనే అధిక కష్టాలు**

చింతూరు మండలంలోని సోకిలేరు వాగు కారణంగా ఏటా మండలంలోని ముకునూరు, నర్సింగపేట, తిమ్మిరిగూడెం, ఏజీ కొడేరు, మల్లెతోట, ఉలుమూరు, రామన్నపాలెం, బొడ్రాయిగూడెం, చినసీతనపల్లి, పెదసీతనపల్లి, కొండపల్లి గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎగువ ప్రాంతంలో కురిసే భారీ వర్షానికి ఈ వాగు లోలెవల్ వంతెన పై నుంచి ఉధృతంగా ప్రవహిస్తూ రాకపోకలకు అంతరాయం కలుగిస్తోంది. అలాగే గోదావరి, శబరి నదుల నీటి మట్టాలు పెరిగితే సోకిలేరు వాగు ఎగపోటుకు గురై కూడా రాకపోకలు స్తంభిస్తున్నాయి. ఇక్కడ హైలెవల్ వంతెన నిర్మించడం ద్వారా వరదను కట్టడి చేసే అవకాశముంది.

**ఇసుకమేటలతో ఇబ్బందులు**

మండలంలోని జల్లివారిగూడెం వాగు ఇసుక మేటలతో నిండిపోవడంతో చిన్నపాటి వర్షానికే వరదనీరు చప్టా పై నుంచి ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇక్కడ ఇసుక మేటలు తొలగించడంతో పాటు లోలెవల్ వంతెన నిర్మించడం ద్వారా వరదనీరు రహదారిపై నుంచి ప్రవహించకుండా నిలువరించే అవకాశముందని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి వాగుపై వంతెన నిర్మించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతులకు ఎరువుల పంపిణీ



రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న ఏపీడీ రాంబాబు, ఏపీఎం రామాంజనేయులు తదితరులు

రాజవొమ్మంగి: మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన వనాలను సాగుచేస్తున్న రైతులకు ఏపీడీ రాంబాబు ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెండేళ్లగా దాదాపు 420 ఎకరాల్లో మామిడి, జీడి మామిడి, కొబ్బరి, నిమ్మ, సాగవుతున్నట్టు ఆయన వెల్లడించారు. ప్రతి రైతుకు రూ.1,750 విలువ చేసే నీటిలో కరిగే ఎన్‌పీకే ఎరువు ప్యాకెట్, ఫార్ములా-4 సూక్ష్మపోషకాలు, క్రిమి సంహారిణిగా పనిచేసే వేప నూనె బాటిల్ ఇస్తున్నామన్నారు. అనంతరం వాటిని ఏఏ మోతాదుల్లో ఉపయోగించాలో వివరించినట్టు చెప్పారు. మొక్క చుట్టు గొప్పు తవ్వి ఎరువులు వినియోగించాలని సూచించినట్టు తెలిపారు. కలెక్టర్ దినేష్‌కుమార్, ఐటీడీసీ పీవో సింహాచలం చొరవతో ఐడీడీఏ ద్వారా ఈ ఎరువులు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా రంపచోడవరం డివిజన్‌లో సాగుచేస్తున్న 4,500 ఎకరాలకు చెందిన ఉద్యానవన రైతులకు ఎరువులు సరఫరా చేస్తున్నామన్నారు. కొన్ని రైతు క్షేత్రాలను ఆయన స్వయంగా పరిశీలించి ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. ఏపీఓ. సురేష్ కుమార్, ఏపీఎం రామాంజనేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో లవరాజు

చింతూరు: గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి లవరాజు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చింతూరు, కూనవరం, వీఆర్ పురం, ఎటపాక మండలాలకు చెందిన ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులతో ఆయన శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో లవరాజు మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు. దీంతో పాటు ఇంటి పన్నుల వసూళ్లు, పంచాయతీ వనరుల సేకరణ, పీఆర్ వన్ యాప్ వంటి అంశాలపై నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు. ఎంపీడీవో చైతన్యకళ్యాణ్, ఈవోఆర్డీ మోహన్ పాల్గొన్నారు. అనంతరం డీపీవో లవరాజును చింతూరు వైస్ ఎంపీపీ-2 యడమ అర్జున్ కలిసి మండలంలో ఖాళీగా ఉన్న పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని కోరారు.

# ఆదివాసీల ఆర్థికాభివృద్ధికి వీడీవీకేలు



వీవోఏలకు సూచనలిస్తున్న అధికారులు, సిబ్బంది

రాజవొమ్మంగి: ఆదివాసీలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు వీడీవీకేల ఏర్పాటుచేస్తున్నట్టు వెలుగు కార్యాలయం ఏపీఎం రామాంజనేయులు అన్నారు. వీడీవీకే ( వన్‌దన్ వికాస్ కేంద్రాల) ఏర్పాటుకు చేపట్టాల్సిన చర్య, ప్రణాళికల గురించి ఆయన శుక్రవారం వెలుగు కార్యాలయంలో సీసీలు, వీఓఏలకు అవగాహన కల్పించారు. ఇందు కోసం ఎంఎఫ్‌పీ సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో సంఘంలో 20 మంది సభ్యులు ఉండాలన్నారు. 15 ఎంఎఫ్‌పీలలోని సభ్యులందరితో (సుమారు 300 మందితో) ఒక వీడీవీకే ఏర్పాటుచేయాలన్నారు. మండలంలో సుమారు 140 ఎంఎఫ్‌పీ సంఘాలు ఉన్నాయని, మరో 60 సంఘాలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక్కో వీటీడీఏకు ప్రభుత్వం రూ. 15లక్షల నిధులు రెండు దఫాలుగా సమకూరుస్తుందన్నారు. ఆ సొమ్ముతో ఆ ప్రాంతంలో విరివిగా లభించే అటవీ, వ్యవసాయ ఉత్పత్తులైన చింతపండు, కరక్కాయలు, చింతపిక్కలు, అడ్డాకులు, తేనె, జీడిమామిడి పిక్కలు, జాఫ్రా గింజలు, మైనం కొనుగోలు చేసి వాటిని శుద్ధి చేసి విక్రయించేందుకు ఆయా సంఘాలకు మార్కెట్టు సదుపాయం కల్పిస్తుందన్నారు. వీడీవీకేల ఉపయోగాన్ని ప్రతి గ్రామానికి వెళ్లి డ్వాక్రా సంఘాల్లోని గిరిజన సభ్యులకు వివరించాలని ఆదేశించారు.